క్లుప్తంగా

లారీని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు



ఐనవోలు: లారీని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ సంఘటన మండలంలోని పంథిని గ్రామ శివారు వరంగల్ –ఖమ్మం రహదారిపై మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. ఖమ్మం నుంచి వరంగల్ వైపుకు లోడుతో లారీ వెళ్తుంది. జఫర్‌ఘడ్ హిమ్మత్‌నగర్ నుంచి వరంగల్ వైపుకు వస్తున్న ఆర్టీసీ బస్సు వరంగల్–ఖమ్మం రహదారి పంథిని గ్రామ శివారులో నెమ్మదిగా వెళుతున్న లారీని ఓవర్‌టేక్ చేసే క్రమంలో ఢీ కొట్టింది. ఈ ఘటనలో ప్రయాణికులకు స్వల్పగాయాలు కాగా బస్సు ముందుభాగం అద్దం ధ్వంసం అయ్యింది. బస్సు డ్రైవర్ అజాగ్రత్త వలన ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన వీఓఏలు



దామెర: తమ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి వేతనాలు పెరిగే విధంగా సహకరించిన ఎమ్మెల్యే ధర్మారెడ్డిని మండలంలోని వీఓఏలు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం ఎమ్మెల్యే ధర్మారెడ్డిని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఆ సంఘం మండల అధ్యక్షురాలు ప్రేమలత మాట్లాడారు. వేతనాలు పెంచుతూ వీఓఏల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు కేసీఆర్ అన్నారు. ఎన్నో ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న తమను గుర్తించిన రూ. 3900 వేతనాన్ని రూ. 5000 కు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఏపీఎం డాక్టర్ ఝాన్సీ, వీఓఏలు ఆలేటి అరుణ, ఇందిర, చిర్ర కవిత, రజిత, స్వప్న, శ్రీను, యమున, కల్పన, వాణి, రాధిక తదితరులు ఉన్నారు.

ప్రత్యేక పూజలు

కమలాపూర్: బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వాహణ కమిటీ చైర్మన్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కారు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డ సందర్భంగా మండలంలోని మాదన్నపేట శివాలయంలో ఆ పార్టీ నాయకులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజల ఆశీర్వాదం, దేవుడి అనుగ్రహంతో ఈటల రాజేందర్ కారు ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడ్డారని, ఆయన కలకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు చెప్పారు. అనంతరం ఈటల చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బాబు, తంగళ్లపెల్లి రమేష్, రాజ్‌మహ్మద్, నరేష్, రాజ్‌కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల యూనిట్లు పంపిణీ

ఆత్మకూరు: మండలంలోని పెద్దాపూర్, లింగమడుగుపల్లి గ్రామాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు మంజూరైన గొర్రెల యూనిట్లను మంగళవారం స్థానిక ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. గొల్ల, కురుమల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గొర్రెలు అందించడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సావురే కమలరాజేశ్వర్‌రావు, యాదవసంఘం మండల అధ్యక్షుడు నాగనబోయిన సాంబయ్య, మండల పశువైద్యాధికారి డాక్టర్ ధర్మానాయక్, బీఆర్‌ఎస్ నాయకులు కక్కెర్ల రాజు, బొల్లోజు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

'సింహగర్జన'కు తరలిరావాలి

నడికూడ: ఈ నెల 10వ తేదీన సరూర్‌నగర్ గ్రౌండ్‌లో నిర్వహించతలపెట్టిన బీసీల సింహగర్జన సభకు తరలిరావాలని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జ్ మల్లేశంగౌడ్ పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో బీసీలకు 60 శాతం టికెట్లు కాంగ్రెస్, బీజేపీలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సింహగర్జన సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. పుట్ట రాజు, శ్యామ్‌రాజ్, రమేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

ఎల్కతుర్తి: మండలంలోని జీల్గుల గ్రామానికి బుధవారం ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్, జెడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్ రానున్నట్లు బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల సమ్మయ్యగౌడ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. గ్రామంలో మైనారిటీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

తాగునీటిబోరు ప్రారంభం

కమలాపూర్: మండలంలోని భీంపల్లి ఎస్సీ కాలనీలో గ్లోబల్ కొలాబరేషన్ ఇనిషియేటివ్స్ (జీసీఐ) సంస్థ సహకారంతో తాగునీటి బఏర్పాటు చేయగా స్థానిక సర్పంచ్ జవ్వాజి పద్మకుమారస్వామి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.లక్ష వ్యయంతో తాగునీటి అవసరాల కోసం బోర్ ఏర్పాటు చేసిన సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్, జీసీఐ వరంగల్ కో ఆర్డినేటర్ జయకిషోర్, సంస్థ ప్రతినిధులు ప్రభాకర్, వరికిల్ల ప్రసాద్, రాజబాబు, రఘు, వార్డు సభ్యులు రవి, రాంమూర్తి పాల్గొన్నారు.



పరకాల: ఉపాధ్యాయురాలు మణెమ్మను సన్మానిస్తున్న కౌన్సిలర్, తదితరులు



ఐనవోలు : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న డీసీసీబీ చైర్మన్ రవీందర్‌రావు, ఎంపీపీ మధుమతి



కమలాపూర్ : రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు



పరకాల : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న అధ్యాపకులు

ఉపాధ్యాయులు మార్గనిర్దేశకులు

పరకాల: ఉపాధ్యాయ వృత్తి జీవన విధానమని, ప్రాచీన కాలం నుంచి భారతదేశం విశ్వగురువుగా కొనియాడబడుతుందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్‌కుమార్ అన్నారు. భారత రత్న, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకుని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాళ్లు సంపత్‌కుమార్, డాక్టర్ సంతోష్‌కుమార్‌తో పాటు అధ్యాపకులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశ పరిస్థితులను శాస్త్ర, సాంకేతిక రంగాల దిశానిర్దేశాన్ని, విలువలను ముందుకు తీసుకెళ్లే దేశ మార్గనిర్దేశకులుగా ఉపాధ్యాయులు రాణిస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిని పవిత్రంగా భావించడం జరుగుతుందన్నారు. డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ అరుణ, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి సర్దార్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఇందిరాదేవి, డాక్టర్ నవీన్, అవోక్ మోరె, రవికుమార్, సుస్మిత, సుభాషిణి, కుమారస్వామి, సంజయ్, స్వప్న, రఫీ, రాజు, శ్రీనివాస్, పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన పట్టణంలోని ప్రాథమిక పాఠశాల (హరితనగర్)కు చెందిన మడికొండ మణెమ్మను 13, 1 వ వార్డు కౌన్సిలర్ శనిగరపు రజనీ, మడికొండ సంపత్‌కుమార్ సన్మానించారు. అదే విధంగా పట్టణంలోని సీఎస్ఐ పాఠశాల ఉపాధ్యాయులను ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కల్యాణ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునంద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

కమలాపూర్‌లో..

కమలాపూర్: మండల వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో, ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాలతో పాటు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు అధ్యాపకులు, ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. వైస్ ప్రిన్సిపాల్ కవిత, ప్రిన్సిపాల్ ఓదెల మల్లయ్య మాట్లాడుతూ అన్ని వృత్తుల్లోకెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందన్నారు. సమాజంలో గురువుల ప్రాధాన్యత, ఔన్నత్యాన్ని విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు నాటికలు, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ పీఓ రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, డిప్యూటీ వార్డెన్ రవి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పుష్పలత, సురేష్‌బాబు, కుమారస్వామి, శోభాదేవి, యామిని, శ్రీనివాస్, సంధ్యారాణి, భిక్షపతి, వెంకటేష్, శ్రావణ్, అశోక్, నాగరాజు పాల్గొన్నారు.



ఐనవోలు : డీసీసీబీ చైర్మన్ రవీందర్‌రావును సన్మానిస్తున్న స్థానిక ప్రజా ప్రతినిధులు

ఐనవోలులో..

ఐనవోలు: ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్‌కు పునాది అని వారి సేవలు వెలకట్టలేనివని వరంగల్ డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీ, ప్రభుత్వ పాఠశాలల్లో ఎంపీపీ మధుమతితో కలిసి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ద్వారా ఎమ్మెల్యే రమేష్ అందించిన శాలువాలు, ప్రశంసాపత్రాలను ఉపాధ్యాయులకు అందించారు. గురువులకు పెన్నులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో గురువు స్థానం అత్యున్నతమైందని, అలాంటి గురువులను సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గట్టుమల్లు ఫౌండేషన్ ద్వారా శాలువాలతో ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులను సన్మానించారు.



ధర్మసాగర్ : మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శ్రీనివాస్



శాయంపేట : ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంపీపీ తిరుపతిరెడ్డి

డీసీసీబీ చైర్మన్‌కు ఘన సన్మానం

గురుపూజోత్సవంలో భాగంగా మంగళవారం స్థానిక నాయకులు డీసీసీబీ చైర్మన్ రవీందర్‌రావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజకీయాల్లో ఓనమాలు నేర్పించి ప్రజాప్రతినిధులుగా ఎదగడానికి సహకరించిన రవీందర్‌రావును రాజకీయ గురువుగా భావించి సన్మానించినట్లు తెలిపారు. రైతుబంధు సమితి మండల కో ఆర్డినేటర్ మునిగాల సంపత్‌కుమార్, సర్పంచ్ జన్ను కుమారస్వామి, ఉప సర్పంచ్ అడ్డగూడి సతీష్, సొసైటీ డైరెక్టర్ వడిచర్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీహర్షుడు, సునీత, శ్రీనివాస్ రెడ్డి, ఎల్లయ్య, మధుకర్, సారయ్య, సోమయ్య, లక్ష్మయ్య, మాధవి, రాజిరెడ్డి, ఉపేంద్ర, నాగేశ్వర్‌రావు, ఎస్‌ఎంసీ చైర్మన్ కుమారస్వామి, పాల్గొన్నారు.



దామెర : ఊరుగొండ పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు

శాయంపేటలో..

శాయంపేట : ఉపాధ్యాయులే విద్యార్థులకు మార్గదర్శకులని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని పీఆర్టీయూ ఆధ్వర్యంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం మండల అధ్యక్షుడు రాజాయోగేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ హాజరై మాట్లాడారు. విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో విద్యను బోధించి మంచి నడవడిక నేర్పాలని కోరారు. రిటైర్డ్ ఎంఈఓ పున్నం యాదవరెడ్డి అందించిన శాలువాలు, మెమొంటోలతో 13మంది ఉపాధ్యాయులను మండల స్థాయి ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి సత్కరించారు. ఎంపీడీఓ ఆమంచ కృష్ణమూర్తి, ఎంఈఓ రమాదేవి, పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి రాథోడ్‌సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దామెరలో..

దామెర: విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని వైస్ ఎంపీపీ జాకిర్‌అలీ అన్నారు. మండలంలోని ఊరుగొండ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన మహనీయుడని కొనియాడారు. విద్యార్థులు రాధాకృష్ణ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. అలాగే మండల వ్యాప్తంగా ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, మల్లయ్య, డాక్టర్ ఆర్ గణపతి పాల్గొన్నారు.

ధర్మసాగర్‌లో..

ధర్మసాగర్: ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని, జ్ఞానం, నైపుణ్యం, సామాజిక బాధ్యతను తీర్చిదిద్దడంలో ప్రముఖ పాత్ర పోషిస్తారని కళాశాల ప్రిన్సిపాల్ అప్పాల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈర్ష్య, అసూయలు లేకుండా విద్యార్థులను స్వచ్ఛందంగా ప్రేమించే ఏకైక వృత్తి ఉపాధ్యాయులదేనని అన్నారు. విద్యార్థులు ప్రశ్నించే గుణాన్ని ఉపాధ్యాయుల నుంచి పొందాలని కోరారు. విద్యార్థులు అధ్యాపకులను బోధనేతర సిబ్బందిని ఘనంగా సన్మానించారు. జాతియ సేవా పథకం అధికారి జ్యోతి, అధ్యాపకులు కనకయ్య, బాబురావు, రాములు, వెంకట్, ఆజమ్, గోపాలకృష్ణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై ఎమ్మెల్యేను నిలదీయండి



మాట్లాడుతున్న మహేందర్

ఐనవోలు: అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి ఎన్నికల ముందు గ్రామాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను ప్రజలు నిలదీయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రలోని మంగళవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మండలంలో పలుకుబడి ఉందంటూ చెప్పుకునే ఐదారుగురిని దళితబంధు పథకానికి ఎంపిక చేసి అర్హులకు అన్యాయం చేశారని ఆరోపించారు. వందలాది మంది బీసీలు దరఖాస్తు చేసుకుంటే బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన వారికి మాత్రమే బీసీ బంధు ఇచ్చారని అన్నారు. గృహలక్ష్మి పథకాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు వారికి అనుకూలంగా ఉండే వారికి మాత్రమే మంజూరు అయ్యేలా ప్రణాళికలు రచిస్తున్నారని ఆరోపించారు. నిరుపేదలను పక్కకు నెట్టి ఇష్టారీతిగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యేను గ్రామాల్లో ప్రశ్నించాలని సూచించారు. గతంలో పారదర్శక పాలన అందించిన కాంగ్రెస్‌ను ప్రజలు ఆదరించాలన్నారు. ప్రధాన కార్యదర్శి చిరంజీవిరెడ్డి, అధికార ప్రతినిధి సునీల్, రహీంపాషా, భాస్కర్, వెంకటరమణ, సంపత్, రాజు, భాస్కర్, రహీంఖాన్, అశోక్, శ్రీనివాస్, రాజయ్య పాల్గొన్నారు.

వెట్టిచాకిరీ ఒప్పుకోం : ఆశ వర్కర్లు



పీహెచ్‌సీ ఎదుట ధర్నా చేపట్టిన ఆశ వర్కర్లు

ఎల్కతుర్తి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమను చిన్నచూపు చూస్తూ వెట్టిచాకిరీ చేయిస్తుందని ఆశ వర్కర్లు మండిపడ్డారు. సమస్యల పరిష్కారానికి ఈనెల 11 వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఎల్కతుర్తి, గోపాల్‌పూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఎదుట ధర్నా చేపట్టి మెడికల్ ఆఫీసర్లకు వినతిపత్రం అందించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆరోగ్య సేవలందిస్తున్న ఆశ వర్కర్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని అన్నారు. వారి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆశ కార్యకర్తలకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, సంవత్సరానికి ఐదు జతల యూనిఫాం అందించాలన్నారు. అలాగే 32 రకాల రిజిస్టర్లను ప్రభుత్వమే ముద్రించి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో ఇచ్చిన అలవెన్స్‌లు ప్రతీ నెల ఇవ్వాలని అన్నారు. లెప్రసి, కంటివెలుగు సర్వేల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, పారితోషకం లేని పనులను అప్పగించొద్దని అన్నారు. హెల్త్‌కార్డులు, ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కల్పన, సునంద, జ్యోతి, రజని పాల్గొన్నారు.

బాధితులకు వరం సీఎంఆర్‌ఎఫ్



బాధితుడికి ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

ఆత్మకూరు: అనారోగ్యం బారిన పడిన బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ వరంగా మారుతుందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని లింగమడుగుపల్లికి చెందిన జెనీత్‌కు రూ.4 లక్షల విలువగల ఎల్‌ఓసీ పత్రాన్ని మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో పేదలకు సీఎం ఆర్‌ఎఫ్ తెలియదన్నారు. సీఎం కేసీఆర్ పేదల సంక్షేమం కోసం అహర్నిషలు కృషిచేస్తున్నారని అన్నారు. పేదలు అనారోగ్యం బారిన పడితే కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందినా సీఎంఆర్‌ఎఫ్ అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్కతాళ్ల రవీందర్, వేముల నవీన్ ఉన్నారు.

సఖి సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ఐనవోలు: సఖి వన్‌స్టాప్ సెంటర్ సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, కేస్ వర్కర్ వినీల అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో డాక్టర్లు, ఏఎన్‌ఎం, ఆశ వర్కర్లకు సఖి వన్ స్టాప్ సెంటర్ సేవలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు చట్టాలను ఎలా ఉపయోగించుకోవాలో వివరించారు. విడిపోయే భార్య, భర్తలకు సఖి సెంటర్‌లో కౌన్సెలింగ్ ఇచ్చి బంధాన్ని కలిపే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు గర్భవిచ్ఛిత్తి తదితర వేధింపులకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తున్నట్లు విరించారు. సమస్యలున్న మహిళలకు కౌన్సెలింగ్ నిర్వహించడంతో పాటు న్యాయ, పోలీస్, వైద్య, తాత్కాలిక వసతి సహాయం అందిస్తున్నామన్నారు. బాధిత మహిళలు, బాలికలు టోల్ ఫ్రీ నెంబర్ 181 కు ఫోన్ చేయాలని సూచించారు. సఖి కేంద్రం అందిస్తున్న సేవలపై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని కోరారు. మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్, డాక్టర్ సరిత, సీహెచ్‌ఓ సునంద, సరస్వతి పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి



వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

ఎల్కతుర్తి: మధ్యాహ్న భోజన వంటకార్మికులకు పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆ సంఘం మండల అధ్యక్షురాలు లీసా డిమాండ్ చేశారు. ఈ నెల 20 వ తేదీ నుంచి మధ్యాహ్న భోజన కార్మికులు నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ మేరకు స్థానిక ఎంపీడీఓ తూర్పాటీ సునీతకు మంగళవారం సమ్మె నోటీస్‌ను అందించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు సర్క్యూలర్ నెం: 8/2023 ను వెంటనే అమలు చేసి పెంచిన వేతనాలు చెల్లించాలన్నారు. వంట కార్మికులకు రావల్సిన పెండింగ్ బిల్లులు తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. వంట కార్మికులకు ప్రతీ నెల 5 వ తేదీ లోపు బిల్లులు చెల్లించేలా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలని, నిత్యవసరాలు, ఆహారాన్ని ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించొద్దని అన్నారు. ఉపాధ్యక్షుడు అయిలయ్య, నాయకులు కవిత, స్వరూప, రమ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు గుణపాఠం చెప్పాలి

శాయంపేట : రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పాలకులు పూర్తిగా విఫలమైయ్యారని ఎస్‌ఎఫ్‌ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ విమర్శించారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికొదిలేసిందని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు అనే ఆయుధంతో గుణపాఠం చెప్పాలని కోరారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్‌ఎఫ్‌ఐ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఎండీ ఇస్మాయిల్, కార్యదర్శిగా సిద్దార్థ, సభ్యులుగా నజీర్, ప్రణయ్, మురళి, శివ, రాజ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు.

ఆకు కూరలతో ఆరోగ్యం



అవగాహన కల్పిస్తున్న సునీతారెడ్డి

శాయంపేట : గర్భిణులు ఆకు కూరలు, చిరుధాన్యాలు, పండ్లు తినాలని, పుట్టబోయే బిడ్డకు ఎంతో మేలు జరుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీతారెడ్డి అన్నారు. మండలంలోని పెద్దకోడెపాక, ప్రగతిసింగారం, సూరంపేట గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో జాతీయ పోషణమాసం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, తల్లులతో కలిసి పోషణ ప్రతిజ్ఞ చేశారు. గర్భిణులు, బాలింతలు పోషకాహారం, చిరుధాన్యాలు, ఆకు కూరలు, పండ్లు, కూరగాయలు ఎక్కువ తీసుకోవడం ద్వారా పుట్టబోయే బిడ్డకు ఎదుగుదల బాగుంటుందన్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు సుమలత, రజిత, అంగన్‌వాడీ టీచర్ శ్రీలత ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.